www.prajasakti.com
ప్రజాశక్తి
సోమవారం 15 సెప్టెంబర్ 2025
5
డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ

ఎస్‌పిగా రాహుల్ మీనా బాధ్యతల స్వీకరణ

బాధ్యతలు స్వీకరిస్తున్న రాహుల్ మీనా

ప్రజాశక్తి - అమలాపురం

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్‌పిగా రాహుల్ మీనా ఆదివారం అమలాపురంలోని ఎస్‌పి కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. జిల్లాకు విచ్చేసిన నూతన ఎస్‌పి రాహుల్ మీనాకు జిల్లా అదనపు ఎస్‌పి ఎవిఆర్‌పిబి.ప్రసాద్ పుష్పగుచ్ఛం అందజేసి సాదరంగా స్వాగతంపలికారు. అనతరం పోలీస్ గౌరవవందనం స్వీకరించి ఆయన జిల్లా ఎస్‌పిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్‌పి రాహుల్‌మీనాకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

సమస్యలపై రణభేరి

- బోధనేతర పనులతో సతమతం
- డిమాండ్ల అమలులో జాప్యం చేస్తున్న ప్రభుత్వం
- సిపిఎస్ రద్దుపై నిర్లక్ష్యం
- నేటి నుంచి యుటిఎఫ్ ఉద్యమ కార్యాచరణ

ఉపాధ్యాయుల సమస్యలపై ఉద్యమించిన యుటిఎఫ్ నాయకులు(ఫైల్‌ఫోటో)

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తుంది. కూటమి సర్కారు అధికారంలోకి వచ్చి 15 నెలలు గడుస్తున్నప్పటికీ ఉపాధ్యాయ సమస్యలను కనీసంగానైనా పట్టించుకోని పరిస్థితి ఉంది. ఎన్నో ఏళ్ళుగా పోరాటం చేస్తున్నా సిపిఎస్‌ను రద్దు చేయడం లేదు. డిఎతో సహా ఇతర బకాయిలను విడుదల చేయడం లేదు. ప్రధానంగా బోధనేతర పనులతో ఇబ్బందులకు గురిచేస్తుంది. దీంతో ప్రభుత్వ విద్యారంగం నానాటికి కుంటుపడుతుంది. విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించేందుకు పూర్తిస్థాయిలో ఉపాధ్యాయులు సమయాన్ని కేటాయించలేకపోతున్నారు. దీనికి కారణం బోధనేతల పనులే. యాప్‌ల భారంతో అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ విద్యారంగం నిర్వీర్యమైపోతున్న పరిస్థితి నేడు నెలకొంది. దీంతో యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఉద్యమ బాట పట్టారు. ఈ నెల 15 నుంచి ఆర్థిక, విద్యారంగ సమస్యలపై 'రణభేరి' నిర్వహిస్తున్నారు. సోమవారం నుంచి 19వ తేదీ వరకూ కార్యాచరణను రూపొందించారు.

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోన సీమ జిల్లాలో 235 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. పాఠశాలలో సుమారు 2500 మంది ఉపాధ్యాయులు పనిచేస్తుండగా, 50వేల పైచిలుకు విద్యార్థులు ఉన్నారు. అయితే గత ప్రభుత్వ హయం నుంచి బోధనేతర పనులను తప్పించి విద్యార్థులకు పూర్తిగా పాఠ్యాంశాలను బోధించే పనిని మాత్రమే అప్పగించాలని ఉపాధ్యాయులు కోరుకున్నారు. 12వ పిఆర్‌సి కమిషన్‌ను ఏర్పాటు చేయాలని, ఒత్తిడి లేకుండా బోధన సాగించేలా వాతావరణం కల్పించాలని, ఉమ్మడి సర్వీస్ రూల్స్ ద్వారా ప్రమోషన్లు కల్పించాలనే తదితర అనేక డిమాండ్లపై ఆందోళనలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. కూటమి ఏర్పడి 15 నెలలు గడిచినా ఏ ఒక్క సమస్యకు చెప్పుకోదగ్గ పరిష్కారం లభించలేదు. ఉమ్మడి సర్వీసు రూల్సు సమస్యకు పరిష్కారం చూపకుండా ప్రభుత్వమే విద్యా వ్యవస్థను బలహీన పరచిందని టీచర్ల సంఘాల ఆరోపణ. తాత్కాలిక నియామకాలే తప్ప శాశ్వత నియామకాలు లేని వ్యవస్థగా పర్యవేక్షణా వ్యవస్థ తయారైందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బదిలీలు, ప్రమోషన్లు పూర్తయి మూడు నెలలు కావస్తున్నా ఉపాధ్యాయులు ఇంకా పాత స్థానాల్లోనే పని చేయాల్సిన పరిస్థితి నెలకొంది.మూడు నెలలుగా మినిమం టైం స్కేలు టీచర్లకు జీతాలు లేకున్నా అధికారులకు పట్టడం లేదని విమర్శిస్తున్నారు.విద్యాహక్కు చట్టం, ప్రపంచ బ్యాంక్ సాల్ట్ పథకం అమలు పేరుతో 3వ వంతు ప్రైమరీ స్కూళ్ల ఇప్పటికే సింగిల్ టీచర్ స్కూళ్లుగా మారిపోయాయి. సగంపైన హైస్కూళ్లు సింగిల్ సబ్జెక్టు టీచరు స్కూళ్లుగా తయారయ్యాయి. హైస్కూళ్లలో పని చేయాల్సిన స్కూలు అసిస్టెంట్లు సర్ప్ పేరుతో క్లస్టర్ టీచర్లుగా, ప్రైమరీ స్కూలు హెడ్మాస్టర్లుగా పనిచేయాల్సిన పరిస్థితులు కల్పించారు. ఇలా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు.

తగ్గుతున్న బోధన పనులు

ఆన్‌లైన్ పనులకే సమయం అంత వెచ్చించాల్సి రావడంతో బోధన పనులు పక్కకు వెళుతున్నాయి.

విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించేందుకు ఓ పక్క సమయం సరిపోక, మరోవైపు సిలబస్ పూర్తికాక ఒత్తిళ్లు మరింత ఎక్కువ అవుతున్నాయి. సకాలంలో సిలబస్ పూర్తి చేయకపోతే అధికారుల నుంచి బెదిరింపులు ఎక్కువయ్యాయనే ఆందోళన టీచర్ల నుంచి కనిపిస్తుంది. దీంతో ఉపాధ్యాయుల్లో తీవ్ర మానసిక ఆందోళన ఎక్కువై కొందరు ఉపాధ్యాయులు అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్న పరిస్థితులు నెలకొన్నాయి. గుండెపోటు వంటి ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఉపాధ్యాయులు ఒత్తిళ్లను భరించలేక స్వచ్ఛంద ఉద్యోగ విరమణ తీసుకునే ఉపాధ్యాయుల సంఖ్య రోజు రోజుకీ పెరుగుతోంది.

15 నుంచి ఉద్యమ కార్యాచరణ

ఈ నెల 15 నుంచి యుటిఎఫ్ ఉద్యమకార్యాచరణను రూపొందించింది. రాష్ట్ర వ్యాప్తంగా అయిదు దశాలుగా పర్యటించి ఉపాధ్యాయులను ఉద్యమానికి సిద్ధం చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాము. సెప్టెంబర్ 25న విజయవాడలో వేలాదిమందితో 'బహిరంగ సభ' జరగబోతుంది. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వానికి అల్టిమేటం ఇవ్వడం ద్వారా 'రణభేరి' మ్రోగించాలని పిలుపునిచ్చాం.

-టి.చక్రవర్తి, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి

ఉపాధ్యాయులపై విపరీతమైన పని ఒత్తిడి

ఉపాధ్యాయులపై యాప్‌ల పని భారం, విద్యాశక్తి కార్యక్రమాలు, పరీక్ష మూల్యాంకనం, ఆన్లైన్ అప్లోడ్ తదితర బోధనేతర పనులు విపరీతమైన పనిఒత్తిడి కలగజేస్తున్నాయి. బోధనేతర పనులు అన్ని రద్దు చేయాలి పిఆర్‌సి కమిషన్ నియమించాలి, డిఎలు విడుదల చేయా లి, ఐఆర్ ప్రకటించాలి. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలలో సెప్టెంబర్ 15 నుంచి 19 వరకు యుటిఎఫ్ రణభేరి జాత జరుగుతుంది.

-ఎమ్‌టివిఎఎస్.సుబ్బారావు, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి

ఆధునిక సాంకేతికతతో రేషన్ కార్డులు

ప్రజాశక్తి - అమలాపురం

రాష్ట్ర ప్రభుత్వం రేషన్ అక్రమాలకు అడ్డుకట్ట వేస్తూ ఆధునిక సాంకేతికతతో క్యూఆర్ కోడ్ ఆధారిత స్మార్ట్‌రేషన్ కార్డులను రూపొందించిందని రెవెన్యూ డివిజనల్ అధికారి కె.మాధవి అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. స్మార్ట్ రేషన్ కార్డుల్లో జిల్లా పేరు తప్పుగా నమోదైనప్పటికీ ప్రభుత్వ రాయితీలు సంక్షేమ పథకాలు లబ్ధి యథావిధిగా అందుతుందని ఆమె తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డుల్లో జిల్లాల పేర్లు, గ్రామాలు, మండలాలు, ఇతర వివరాల్లో చాల ప్రాంతాల్లో తప్పులు బయటపడుతున్నాయని అన్నారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా పేరు గతంలో జారీ చేసింది ఆధార్ డేటా ప్రకారమని, ఉమ్మడి తూర్పు గోదావరి పేరు ప్రస్తుత కొన్ని ప్రాంతాల స్మార్ట్ కార్డుల లో ప్రచురితమైనదని అన్నారు. అంత మాత్రాన కార్డుదారులు ఎటువంటి అపోహలకు గురి కావలసిన పనిలేదన్నారు. గతంలో మాదిరిగా కార్డుల ద్వారా అన్ని రకాల సంక్షేమ పథకాల లబ్ధిని, రాయితీని యథావిధిగా పొందవచ్చునని తెలిపారు. త్వరలో జిల్లా పేరు మార్పుకు సంబంధించి త్వరలో ఎడిట్ ఆప్షన్ వస్తుందన్నారు. అప్పుడు ఆన్లైన్ ద్వారా మార్పు చేసుకొనవచ్చునని మరలా కొత్త కార్డు జనరేట్ అవుతుందన్నారు. స్మార్ట్రేషన్ కార్డులలో జిల్లాల పేర్లలో తప్పులు ఇటీవల చాలా చోట్ల నమోద య్యాయనీ ఈ సమస్య పలు జిల్లాల్లో కనిపిం చిందన్నారు. ముఖ్యంగా కొత్త జిల్లాల ఏర్పాటుతో పాత జిల్లా పేర్లు స్మార్ట్ కార్డులలో ముద్రితం అయ్యాయని అన్నారు. ఉదాహరణకు డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అనే బదులు తూర్పు గోదావరి జిల్లా అని రావడం వంటి సమస్యలు రాష్ట్ర వ్యాప్తంగా వచ్చాయని అన్నారు. జిల్లాల పునర్విభజన అనంతరం నవీకరణ డేటా సరైన సమయంలో అప్డేట్ కాకపోవడం, ప్రింటింగ్ సమయంలో గతంలో జారీ చేసిన ఆధార్ డేటా ఆధారంగా వివరాలు కార్డులపై రావడం, సొంతంగా డిజిటల్ ఎంట్రీ తదితర వివరాలు తప్పుగా నమోదవ్వడం జరిగిందన్నారు. స్మార్ట్ రేషన్ కార్డులో ఏమైనా జిల్లా పేరు లేదా ఇతర వివరాల్లో తప్పులు ఉంటే, ప్రజలు తమ గ్రామ,వార్డు సచివాలయాన్ని సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. మన మిత్ర యాప్ ద్వారా కూడా ఇంటి వద్దనే స్మార్ట్ ఫోన్ వాట్సాప్ ద్వారా పేర్లు చిరునామాల పొరపాట్లు సరిదిద్దుకొని వెసులుబాటు ఉందన్నారు సచివాలయంలో చేంజ్ ఆఫ్ డీటెయిల్స్ రైస్ కార్డ్స్ సేవ ద్వారా అభ్యర్థించాలన్నారు. అవసరమైన డాక్యుమెంట్లు సమర్పించాలన్నారు. అధికారులు వివరాలను పరిశీలించి, సరిదిద్దిన తర్వాత కొత్త, కరెక్ట్ కార్డును మళ్ళీ పంపిణీ చేస్తారన్నారు లేదా డౌన్లోడ్ చేసుకునే సౌకర్యం కల్పిస్తారన్నారు. అక్టోబర్ 30 లేదా 31వ తేదీ వరకు కార్డ్ సవరణలకు అవకాశం ఉందన్నారు. తప్పులన్నిటిని త్వరగా గుర్తించి దరఖాస్తు చేసుకోవా లన్నారు. జిల్లాల పేర్లు తప్పులు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలు ప్రభుత్వ రాయితీలు యథావిధిగా ఎటువంటి అభ్యంత రాలు లేకుండా అధికారులు అందిస్తారన్నారు. గ్రామ, వార్డు సచివా లయ అభివృద్ధి కార్యాల యాన్ని గానీ, లేదా మీ సేవా కేంద్రాన్ని సంప్ర దించాలని మరింత సమాచారం కోసం పౌరసరఫరాల అధికారులతో సంప్రదించవచ్చన్నారు. స్మార్ట్ రేషన్ కార్డులపై జిల్లాల పేర్లు తప్పుగా వచ్చినట్లయితే సచివాలయంలో దరఖాస్తు చేసుకునే సరిదిద్దుకోవ చ్చునన్నారు.

నేడు యథావిధిగా పిజిఆర్ఎస్

ప్రజాశక్తి - అమలాపురం

జిల్లా కేంద్రంతో పాటు మండల, డివిజన్ కేంద్రాలు, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ఈనెల 15న సోమ వారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) ద్వారా ప్రజల నుంచి అర్జీలను స్వీకరించనున్నట్లు జెసి టి.నిషాంతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీ దారులు తమ దరఖాస్తులను జిల్లా కలెక్టరేటుకు వచ్చే అవసరం లేకుండా %meekosam. ap. gov.in% లో ఆన్లైన్ ద్వారా కూడా సమర్పించవచ్చునన్నారు. దరఖాస్తు పరిష్కారంకాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో ప్రస్తుత సమా చారం ఆన్‌లైన్‌లో తెలుస్తుందని లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1100ను సంప్రదించి తెలుసుకోవచ్చన్నారు. అర్జీ దారులు తమ అర్జీలను సంబంధిత మండల, డివిజన్, మునిసిపాలిటీలలో అందుబాటులో ఉండే అధికారులకు ఇవ్వాలని జెసి సూచించారు. మండల, డివిజన్ స్థాయిల్లో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కారవేదిక కార్యక్రమానికి రావాలని ఆమె తెలిపారు. ఉదయం పది గంటలకు అధికారుల ందరూ తప్పనిసరిగా ఈ కార్యక్రమానికి హాజరు కావాలని అన్నారు. సుపరిపాలన అందించే దిశగా ప్రభుత్వం ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. దీనిలో భాగంగానే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తూ ప్రజా సమస్యలను సకాలంలో పరిష్కరించేందుకై ఆధునిక సాంకేతిక వ్యవస్థలను అందుబాటులో తెచ్చిందన్నారు.

కల్వర్ట్ వద్ద ఇరువైపులా కూలిపోయిన రైలింగ్

ప్రమాదభరితంగా కల్వర్టు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

లొల్ల లాకుల నుంచి కట్టుంగ గ్రామం వెళ్లే దారిలో అంకంపాలెం వెళ్లే ఆర్ఎస్ఎస్ ఛానల్ కాలువపై ఉన్న కల్వర్టు ప్రమాదభరితంగామారింది. కల్వర్టుకు ఇరువైపులా రైలింగ్ కూలిపోవడంతో తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ కల్వర్ట్ రోడ్డు మలుపులో ఉండడంతో ప్రమాదంగా మారింది. దీనిపై వాహనచోదకులు అధికారులకు విన్నవించిన వారు పట్టించుకున్న దాఖలాలు లేవని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు కలగజేసుకుని ఈ కల్వర్టు రెండు వైపులా రైలింగ్ నిర్మించాలని పలు కోరుతున్నారు.

అన్నదాన భవన నిర్మాణానికి రూ. లక్ష విరాళం

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్మిస్తున్న వకుళ మాత అన్నదాన భవన నిర్మాణానికి ఆదివారం పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురానికి చెందిన ఉప్పులూరి గోపాలకృష్ణమూర్తి, ఇందిరాదేవి దంపతలు, వారి కుటుంబ సభ్యులు రూ.1లక్ష విరాళాన్ని ఆలయ డిసి నల్లం సూర్య చక్రధరావుకు అందజేశారు. వీరికి ఆలయం మర్యాదలతో స్వామివారి దర్శనం చేయించి అనంతరం తీర్థ ప్రసాదాలతో పాటు స్వామివారి చిత్రపటం అందజేశారు.

కార్టూ'నిజం'



పంట కాలువపై ఆక్రమణలను తొలగించాలి

ఎంఎల్ఎ సుబ్బరాజుకు రైతుల వినతి

ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజుకు వినతిపత్రం అందజేస్తున్న రైతులు

ప్రజాశక్తి - ఐ.పోలవరం

పంట కాలువలపై ఉన్న ఆక్రమణలను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజుకు రైతులు విన్నవించారు. గుత్తెనదీవి నీటి సంఘం పరిధిలో ఉన్న మురమళ్ల, ఎదుర్లంక, పాతఇంజరం, కొమరగిరి గ్రామ పంచాయితీ పరిధిలో ఉన్న వ్యవసాయ శివారు భూములు ఉన్న రైతులతో గుత్తెనదీవి నీటి సంఘం అధ్యక్షులు సాగి వెంకట పతిరాజు ఆధ్వర్యంలో డిసి ఛైర్మన్ చిలువూరి సుబ్బరాజు, రైతుల సమక్షంలో మురమళ్ల క్యాంప్ ఆఫీస్ వద్ద ఆదివారం ప్రభుత్వ విప్, స్థానిక ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజును కలిసి వారి సమస్యలను వివరించారు. అనంతరం వినతిపత్రం అందజేశారు. రైతులు మాట్లాడుతూ మురమళ్ల వారధి సమీపంలో జాతీయరహదారి పక్కన పంట కాలువ వద్ద ఆక్ర మించుకొని షెడ్లు నిర్మించుకొని వ్యాపారం చేసుకొంటూ చెత్తను పంట కాలువలోకి వేస్తున్నారని అన్నారు. దీంతో దిగువున ఉన్న శివారు భూములున్న రైతులకు నీరందక ఇబ్బందులు పడుతు న్నామని అన్నారు. కోళ్లకు షెడ్లు నిర్మించి వాటి ద్వారా వచ్చే వ్యర్థాలను పంట కాల్వలోకి వదలటం వల్ల ఆ నీరు కలుషితం అవ్వ టం వల్ల ఆ నీరు పశువులు తాగి అనేక వ్యాధులకు గురవుతున్నాయని అన్నారు.14 కి.మీ పంట కాలువ ద్వారా తాగునీరు, సాగునీరు ప్రజలు ఉపయోగించుకొంటున్నారని అన్నారు. గతంలో ఆరు మీటర్లు వెడల్పుతో ఉన్న కాలువ ఇప్పుడు రెండు మీటర్లు కాల్వగా మారిందని, వెంటనే అక్రమంగా కట్టిన షెడ్లను తొలగించానని అన్నారు. ఈ కాలువ ద్వారా సుమారు 3,600 ఎకరాల పంట భూమి ఉందన్నారు. వచ్చే దాళ్వా పంటకు నీరు అందకపోతే దిగువ ఉన్న రైతులు చాలా ఇబ్బందులు పడుతుటారని, ఇదే పరిస్థితి కొనసాగితే దాళ్వా పంటలు పండించ లేమని ఆవేదన వ్యక్తంచేశారు. మా ఇబ్బందులను అర్థం చేసుకొని అక్రమంగా ఉన్న షెడ్లను తొలగించాలని ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజుకు వివరించారు. అనంతరం వినతి పత్రం అందజేశారు. ఆయన స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి తొలగించే ఏర్పాట్లు చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిసి వైస్ ఛైర్మన్ చోడిశెట్టి నాగబాబు, రాయపురెడ్డి స్వామినాయుడు, ముదునూరి కృష్ణార్జున రాజు, చిక్కాల శ్రీనివాస్, లంకల పల్లి మునిరాజు, సాధనాలశ్రీను, గంగాబత్తుల విష్ణుచక్రం, రైతులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా కోటిపల్లి ఏటిగట్టు రోడ్డు

కోటిపల్లి వద్ద గోతులు ఏర్పడిన ఏటిగట్టు రోడ్డు

ప్రజాశక్తి - రామచంద్రపురం

కోటిపల్లి నుంచి రావులపాలెం యానాం వెళ్లే ఏటిగట్టు రోడ్డు పూర్తిగా పాడై ప్రమాదకరంగా ఉంది. ఈ రోడ్డుకు కొన్నిసార్లు మరమ్మతులు చేసినప్పటికీ ప్రస్తుతం పెద్దపెద్ద గోతులు ఏర్పడి పలు ప్రమాదాలు జరుగుతున్నాయి. రావులపాలెం నుంచి యానాం వెళ్లే ప్రయాణికులకు ఇది దగ్గర మార్గం కావడంతో అధిక శాతం ప్రయాణికులు ఈ ఏటిగట్టు రోడ్డును ఉపయోగిస్తారు. ఇటీవల జొన్నాడ నుంచి కోరుమిల్లి నుంచి అదేవిధంగా యానాం పరిసర ప్రాంతాల నుంచి, కుడుపూరు మసకపల్లి తదితర ప్రాంతాల నుంచి ఇసుక తరలిస్తున్న లారీలు టిప్పర్లు పెద్ద ఎత్తున ఏటిగట్టునుండి ప్రయాణించడంతో మొత్తం రోడ్డు ధ్వంసం అయింది. రాత్రి సమయంలో ఈ రోడ్లపై గోతులు కనిపించక పలువురు ప్రమాదాలు గురవుతున్నారు. గత వారం ఈ గోతిలో పడి ఒక వ్యక్తి దుర్మరణం పాలైన సంఘటన చోటుచేసుకుంది. సుమారు యాభై కిలోమీటర్లు పొడవు ఉండే ఈ ఏటిగట్టు రోడ్డు అభివృద్ధికి పలుమార్లు రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులు నిధులు తీసుకువస్తామని ప్రకటించినప్పటికీ అవేమీ అమలు కాలేదు. ముఖ్యంగా కోటిపల్లి నుంచి పాతకోట, అటువైపు సుందర పల్లి వరకు రోడ్డు మరింత దారుణంగా తయారయింది. అధ్వానంగా మారిన ఏటిగట్టు రోడ్డును వెంటనే అభివద్ధి పరచాలని, కనీసం ఈ రోడ్డు వెంబడి ఏర్పడిన గోతులను పూడ్చాలని, రాత్రి సమయంలో ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాల ని కోటిపల్లి పరిసర ప్రాంతాల ప్రజలు, ప్రయాణికులు సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. దీనిపై రహదారి భవనాల శాఖ అధికారులు, కన్జర్వేషన్ అధికారులు స్పందించి ఏటిగట్టు రోడ్డుపై ప్రమాదాలు నివారించేందుకు చర్యలు చేపట్టాలని, వెంటనే గోతులను పూడ్చాలని ప్రయాణికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

సుందరపల్లి వైపు పాడైన ఏటిగట్టు రోడ్డు

మండల ఎస్‌సి సంక్షేమ సంఘ కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి - మామిడికుదురు

రాష్ట్ర ఎస్‌సి సంక్షేమ సంఘం మండల శాఖ నూతన కార్యవర్గ సమావేశం మామిడికుదురు అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నందు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల శాఖ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల శాఖ అధ్యక్షునిగా కారుపల్లి కళ్యాణ్ బాబు, ప్రధాన కార్యదర్శి గా సాధనాల సత్యనారాయణ, ఆర్థిక కార్యదర్శిగా గెడ్డం భాస్కర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా తోట రాజారావు, ఉండ్రు శ్రీరమణ, లిఖితపూడి శ్రీపాల్, తోట ప్రసాద్ తదితరులు ఎన్నికయ్యారు. నూతన అధ్యక్షులు కారుపల్లి మాట్లాడుతూ సంఘ అభివద్ధికి కృషి చేస్తానని, అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్తానని, పే బ్యాక్ టు ద సొసైటీలో భాగముగా వెనుకబడిన పిల్లలకు విద్య అందించడంలో సంఘ సంఘం సహకారం అందిస్తామన్నారు ఈ కార్యక్రమంలో పెయ్యల వీర భద్రరావు, బత్తుల రమేష్ బాబు, బయ్యా మోహన్ రావు, భూపతి మనోహర్ రాజు, నేల శ్రీనివాసరావు, దాకే గోవర్ధనగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

మండల నూతన కార్యవర్గానికి సత్కారం

రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి - ఐ.పోలవరం

పౌర హక్కులను కాపాడే రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవలసిన బాధ్యత అందరి బాధ్యతని నియోజకవర్గ రాజ్యంగ పరిరక్షణ సమితి పేర్కొంది. మండలంలోని కేశనకుర్రు పంచాయతీ పరిధిలోని అల్లూరి చెరువు, పెద లంక గ్రామాల్లో ఆదివారం గడప గడపకు భారత రాజ్యాంగం అనే కార్యక్రమంలో భాగంగా రాజ్యాంగంపై అవగాహనా సదస్సు నిర్వహించారు. తొలుత ఆయా గ్రామాల్లోని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం యలమంచిలి సురేష్ అధ్యక్షతన జరి గిన సదస్సునుద్దేశించి కమిటీ అధ్యక్షుడు పెనుమాల సుధీర్ మాట్లాడుతూ ఎస్‌సి, ఎస్‌టి, బిసి మైనార్టీలు, మహిళలు తమ హక్కులను తెలుసుకుని రాజ్యాధికార కాంక్ష దిశగా అడుగులు వేయాలని సూచించారు. ఎస్‌సి, ఎస్‌టిలపై నిత్యం జరిగే దాడులను తిప్పి కోటాలంటే ఆయా వర్గాలు రాజ్యాధికార సాధనకు ఐక్యం కావాలన్నారు. విద్యావంతులైనపుడే మార్పు సాకరమౌతుందన్నారు. కార్యక్రమంలో పెదలంక గ్రామానికి సరైన రోడ్లు, డ్రెయినేజీ లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అన్నారు. వీధి లైట్లు వేయకపోవడాన్ని యువత, మహిళలు కమిటీ దృష్టికి తీసుకువచ్చారు. అలాగే గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు రెగ్యులర్ టీచర్ లేకపోవడంతో విద్యార్థులు తీవ్రంగా నష్టపోతు న్నారని, అంగన్‌వాడీ సెంటర్‌కు మరుగుదొడ్డి లేక పిల్లలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ సమ స్యలను ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లినా పరిష్కారానికి చర్యలు లేవని వాపోయారు. ఈ కార్య క్రమంలో కుంచే చినబాబు, తాటిపాక ధనబాబు, శరత్, బుడితి నాగేశ్వరరావు, గెద్దాడి దుర్గా ప్రసాద్, జి.శ్రీను, మోకా శ్రీరామ్, ఎం. వెంకటేష్, యల మంచిలి వాసు, ఖైఫ్, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

ఘనంగా ఆనందరావు శత జయంతి

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

మండల కేంద్రం కపిలేశ్వరపురంలో గన్నమని ఆనందరావు శత జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. కపిలేశ్వరపురం గ్రామంలో జన్మించి, వ్యాపారరీత్యా ఒడిశా రాష్ట్రంలో స్థిరపడిన ఆనందరావు గ్రామానికి చేసిన సేవలు చిరస్మరణీయమని మంత్రి కందుల గుర్గేష్, అమలాపురం ఎంపీ హరీష్ మాదుర్, రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రావు, ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. ఆనందరావు అడుగుజాడల లో తన కుమారులు మురళీ కృష్ణ, మోహన్‌రావు గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు, ఆర్థిక సహాయ సహకారాలు అందించడం అభినందనీయమన్నారు. గన్నమని కుటుంబ సభ్యులు ఆర్థిక సహకారంతో అభివృద్ధిపరుస్తున్న హిందూ శ్మశాన వాటిక పనులకు శిలాఫలకం ఎంపీ హరీష్ ఆవిష్కరించారు. ఆనందరావు శత జయంతి సందర్భంగా గ్రంథాలయం భవనం ఎదుట ఏర్పాటు చేసిన ఆయన శిలావిగ్రహాన్ని కుటుంబసభ్యులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సాకా శ్రీనివాస్, మాజీ ఎంఎల్‌సి కూర్మాపురం అబ్బు, మాజీ శాసనమండలి వైస్ ఛైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, తదితరులు, పాల్గొన్నారు.

కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించిన పల్లా శ్రీనివాస్, పాల్గొన్న ఎంపీ, ఎంఎల్ఎ

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ట్రై సైకిల్ అందజేత

ప్రజాశక్తి - రాజోలు

బి.సావరం గ్రామానికి చెందిన వికలాంగుడు చెల్లుబోయిన వీర వెంకట సత్యనారాయణమూర్తికి రాజోలు రోటరీ క్లబ్ సభ్యులు ట్రై సైకిల్ పంపిణీ చేశారు. కాకినాడకు చెందిన ప్రముఖ ఇంజినీర్ గట్టి సత్యనారాయణ మనుమరాలు సోమిశెట్టి అన్విత పుట్టినరోజు సందర్భంగా ఆయన ఆర్థిక సహకారంతో ట్రై సైకిల్ సమకూర్చారు. రోటరీ డిస్ట్రిక్ గవర్నర్ డాక్టర్ కళ్యాణ చక్రవర్తి చేతులు మీదుగా వికలాంగునికి ట్రై సైకిల్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో రోటరీ అసిస్టెంట్ గవర్నర్ గన్నాబత్తుల సత్యవతి, రాజోలు రోటరీ అధ్యక్షులు సోమిశెట్టి ఆంజనేయలు, సోమిశెట్టి నాగలక్ష్మి, కార్యదర్శి నామన షణ్ముఖేశ్వర రావు, మాజీ డిస్ట్రిక్ గవర్నర్ డాక్టర్ బసవ వర్గాలు, చిట్నీడి లక్ష్మణరావు, కసుకుర్తి రామకృష్ణ, మహ్మద్ కిశ్వర్, తాటికాయల అయ్యప్ప నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ట్రైసైకిల్ అందుకున్న వికలాంగునితో రోటరీ క్లబ్ సభ్యులు

విజేతలకు సర్టిఫికెట్ల బహూకరణ

ప్రజాశక్తి - అంబాజీపేట

అంబాజీపేట హైస్కూల్లో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా టైక్వాండో బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ సంబంధించిన సర్టిఫికెట్లను ఎస్ఐ కె.చిరంజీవి చేతుల మీదుగా ఆదివారం విజేతలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పిల్లలను ప్రతిరోజు ప్రాక్టీస్ చేసి టైక్వాండో గేమ్ లో మెలకువలను నేర్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని, క్రమ శిక్షణగా మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోచ్ పి.భూషణం, పి.భార్గవి, డి.రాఘవేంద్ర, విజేతల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అంబాజీపేట హైస్కూల్లో విజేతలకు సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎస్ఐ చిరంజీవి

నేరాలు ఘోరాలు

పుస్తెల తాడు చోరీపై ఫిర్యాదు

ప్రజాశక్తి - రామచంద్రపురం

వివాహిత మెడలోని బంగారు పుస్తెల తాడు దొంగిలించి పరారైన వ్యక్తిపై ద్రాక్షారామ పోలీసులకు ఫిర్యాదు చేశారు. రంగంపేట మండలానికి కోటపాడు గ్రామానికి చెందిన దాసరి దుర్గారాణి ఆమె భర్త కలిసి ఉండూరులో అమ్మగారి ఇంటికి ఆదివారం ఉదయం 9 గంటలకు బైకుపై బయలుదేరి వెళ్లారు. కాపవరం గ్రామ శివారున ఉన్న చెరువు వద్దకు వచ్చేసరికి వారి వెనుక నుంచి ఎవరో గుర్తు తెలియని ఒక వ్యక్తి మోటార్ సైకిల్‌పై వచ్చాడు. దుర్గారాణి మెడలో వున్న బంగారు పుస్తెలు తాడు (రెండున్నర కాసులు)ని లాక్కొని పరారయ్యాడు. దీనిపై ఆమె ద్రాక్షారామ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీనిపై అడిషనల్ ఎస్ఐ .భుజంగరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

కాలువలో పడి వృద్ధురాలి మృతి

ప్రజాశక్తి - ఆత్రేయపురం

ప్రమాదవశాత్తు కాలువలో పడి ఒక వృద్ధురాలు మృతి చెందిన సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. వారి తెలిపిన వివరాలప్రకారం. మండలంలోని లొల్ల గ్రామం వద్ద ముక్తేశ్వరం బ్యాంక్ కెనాల్‌లో ఆదివారం ఉదయం గుర్తుతెలియని మృత దేహాన్ని గ్రామస్తులు గుర్తించి పోలీసులు సమాచారం అందించారు. వెంటనే ఎస్ఐ ఎస్.రాము అక్కడ చేరుకుని వృద్ధురాలి మృతదేహాన్ని ఒడ్డుకు చేర్చి పంచనామా నిర్వహించారు. అనంతరం పోస్టుమార్టం కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆత్రేయపురం రజకపేటకు చెందిన అవిడ సత్యవతి (60) శనివారం పని మీద బయటకు వెళ్లి ఇంటికి తిరిగి రాలేదు. దీంతో మృతురాలి తమ్ముడు సూర్యారావు వారి కుటుంబ సభ్యులు పరిసర ప్రాంతాలు గాలిస్తున్నారు. లొల్ల గ్రామం వద్ద కాలువలో పడి మహిళ చనిపోయిందంటూ వారికి తెలిసింది. దీంతో వారు కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి చూడగా మృతి చెందిన ఆమె తన అక్క సత్యవతిగా గుర్తించారు. దీనిపై మృతురాలు తమ్ముడు సూర్యారావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు సత్కారం

తెలుగు భాషను పరిపుష్టం చేయాలి

ప్రజాశక్తి - అంబాజీపేట

తెలుగు భాషను పరిపుష్టి చేయవలసిన బాధ్యత భాషోపాధ్యాయులపై ఉందని ప్రముఖ పద్యకవి, రిటైర్డ్ భాషోపాధ్యాయులు పచ్చిమాల శివ నాగరాజు అన్నారు. అంబాజీపేట హైస్కూల్ లో రాష్ట్ర, జిల్లా, స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు పొందిన తెలుగు భాషోపాధ్యాయులకు దళిత తెలుగు పండితుల సమూహం తరప్పున ఆదివారం సత్కార సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శివ నాగరాజు మాట్లాడుతూ మాతృభాష లోని మాధుర్యాన్ని విద్యార్థులకు రుచి చూపించవలసిన బాధ్యత తెలుగు ఉపాధ్యాయులపై ఉందని అన్నారు. ఏ భాషకు లేని ప్రత్యేకత తెలుగు భాషకు ఉందన్నారు. పద్యం తెలుగువారి సొత్తు అన్నారు. తెలుగు భాషాభివృద్ధి సమితి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గూటం స్వామి మాట్లాడుతూ ఆంగ్లం నేర్చుకోవడంలో తప్పులేదని, కానీ తెలుగును నేర్చుకోకపోవడం ఒప్పు కాదన్నారు. మన సంస్కృతిని పరిరక్షించాలంటే మాతృభాషాభ్యాసం తప్పనిసరి అని ఉద్ఘాటించారు. ప్రాథమిక స్థాయి నుంచి మాతృభాష పట్ల విద్యార్థులు శ్రద్ధ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతకు సత్కారం

ప్రజాశక్తి - జగ్గంపేట

స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్న వాలచర్ల వరలక్ష్మికుమారి దంపతులను ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ సన్మానించారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పివి.సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎంఎల్ఎ మాట్లాడుతూ విద్యార్థులకు ఎన్ని పథకాలు ఇచ్చిన ఉపాధ్యాయులు అందించే ఉత్తమ విద్య వల్లే వారు ప్రయోజకులు అవుతారన్నారు. మన ప్రాంత వాసి వరలక్ష్మి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అవార్డు అందుకోవడం మనందరికీ గర్వకారణమన్నారు. అనంతరం అవార్డు గ్రహీతను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు, టిడిపి నాయకులు ఎస్‌విఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, దేవరపల్లి మూర్తి, పిలా మహేష్, సాంబబత్తుల చంద్రశేఖర్, యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు ఎంవి.సాయిరాం, మండల శాఖ అధ్యక్షులు జి. వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీకి ఘన సత్కారం

ప్రజాశక్తి - జగ్గంపేట

గండేపల్లి మండలం ఎన్‌టి రాజాపురం మత్స్య సహకార సంఘం నూతన కమిటీని ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ సత్కరించారు. ఆదివారం స్థానిక టిడిపి కార్యాలయంలో జరిగింది. ఈ నెల 9న జరిగిన ఎన్నికల్లో ఇజ్జిన రాములు ప్యానెల్ 9 మంది సభ్యులు గెలుపొందారు. ఈ నేపథ్యంలో గండేపల్లి సొసైటీ ఛైర్మన్ కంటిపూడి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఎంఎల్ఎను నూతన కమిటీ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎంఎల్ఎ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహన్‌రావు, టిడిపి నాయకులు కంటిపూడి సత్యనారాయణ, కేతిన వెంకన్నచౌదరి, కానుకలను శ్రీను, జాస్తి సత్యనారాయణ పాల్గొన్నారు.

మరిడమ్మ ఆలయంలో అన్నదానం

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక మరిడమ్మ ఆలయంలో ఆలయ అసిస్టెంట్ కమిషనర్ కె.విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఆదివారం అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎసి విజయలక్ష్మి మాట్లాడుతూ దాతల సహాయ సహకారాలతో అన్నదానం నిర్వహిస్తున్నామన్నారు. ఈ అన్నదాన కార్యక్రమంలో వేద పండితులు ఐవి.ప్రసాద్ శర్మ, ఎన్‌వి.అవధాని, తదితరులు పాల్గొన్నారు.

వైద్య, ఆరోగ్య శాఖకు ప్రథమ స్థానం

జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణ ఆంధ్ర-2047లో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖకు మొదటి స్థానం లభించిందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.వెంకటేశ్వరరావు తెలిపారు. 'స్వర్ణ ఆంధ్ర 2047' లక్ష్యంతో 2047 నాటికి రాష్ట్రాన్ని ఆరోగ్యపరంగా దేశంలోనే అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. వైద్య, ఆరోగ్య రంగానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ప్రజాశక్తి ముఖాముఖీలో తెలిపిన వివరాలు ఆయన మాటల్లోనే...

స్వర్ణ ఆంధ్ర 2047 లక్ష్యం ఏమిటి..?

ప్రతి పౌరుడి ఆరోగ్యం రాష్ట్ర అభివృద్ధికి మూలాధారం అనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణ ఆంధ్ర 2047 అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. జిల్లాలో పిల్లలకు పూర్తి టీకాలు, శిశు మరణాల రేటు తగ్గుదల, నవజాత శిశు మరణాల రేటు, ఐదేళ్ల లోపు పిల్లల మరణాల రేటు, మాతృ మరణాల రేటు, గర్భిణీ స్త్రీలలో రక్తహీనత నివారణ, జాతీయ నాణ్యత హామీ ప్రమాణాల సౌకర్యాలు, ఎన్‌సిడి ఫాలోఅప్, క్షయరోగం విజయవంతమైన చికిత్స రేటు, డెంగీ కేసు మరణాల నిష్పత్తి తగ్గింపు మొదలైన కీలక పనితీరు సూచికల్లో 92 శాతం రేటింగ్ సాధించాము.

పిహెచ్‌సిలు, సిహెచ్‌సిలలో అందుతున్న వైద్య సేవలు..?

ప్రాథమిక ఆరోగ్య సదుపాయాలు ప్రతి ఒక్కరికీ అందించేలా చర్యలు చేపడుతున్నాము. ప్రతి గ్రామానికి ఆరోగ్య సబ్ సెంటర్లు, అన్ని మండలాలకు పిహెచ్‌సిలు, సిహెచ్‌సిలను ఆధునిక పరికరాలతో అభివృద్ధి చేస్తున్నాము. వైద్య సిబ్బంది బలోపేతంలో భాగంగా డాక్టర్లు, నర్సులు, పారామెడికల్ సిబ్బంది నియామకం, విధులు నిర్వహిస్తున్న సిబ్బందిలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ చేపడుతున్నాము. మాతా-శిశు ఆరోగ్యంపైనా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాము. 100 శాతం టీకాలు, సురక్షిత ప్రసవ సదుపాయాలు, పోషకాహార పథకాలు అందజేస్తున్నాము.

సీజనల్ వ్యాధుల నియంత్రణకు ఎటువంటి చర్యలు..?

మలేరియా, డెంగీ, ఫైలేరియా వంటి వ్యాధుల నిర్మూలన, జీవనశైలి వ్యాధుల నియంత్రణపై అవగాహన కల్పిస్తున్నాము. ఆరోగ్య మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించాము. జిల్లా ఆసుపత్రులను సూపర్ స్పెషాలిటీ స్థాయికి తీసుకెళ్లడం, టెలీమెడిసిన్ మరియు డిజిటల్ హెల్త్ రికార్డుల వినియోగం పెరిగింది. అత్యవసర వైద్య సేవలు అందించటంలో భాగంగా 108, 104 అంబులెన్స్ సేవల విస్తరణ, విపత్తుల సమయంలో తక్షణ వైద్య సహాయం అందిస్తున్నాము. సామాజిక ఆరోగ్యంపై అవగాహన, ప్రజల్లో ఆరోగ్య సాక్షరత పెంపు, వ్యసనాల నివారణ, పోషకాహారం ప్రాధాన్యం వంటి అంశాలను తెలియజేస్తున్నాము.

లక్ష్య సాధనపై మీ అభిప్రాయం..?

కలెక్టర్ మార్గదర్శకత్వం, డిప్యూటీ డిఎంహెచ్ఒలు, అడిషనల్ డిఎంహెచ్ఒలు, ప్రోగ్రామ్ ఆఫీసర్లు, డాక్టర్లు, ఎఎన్ఎంలు, ఆశావర్కర్లు, పారామెడికల్ సిబ్బంది, ఇతర ఆరోగ్య సిబ్బంది సమిష్టి కృషితో ఈ విజయం సాధ్యమైంది. ఆరోగ్య రంగంలో అభివృద్ధి లక్ష్యాలను సాధించడం, ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించడం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి జిల్లా ఆసుపత్రుల వరకు మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం కోసం జిల్లా స్థాయి అధికారులు కృషి కొనసాగిస్తాము. ప్రజల ఆరోగ్య రక్షణలో సమగ్ర సేవలు అందించేందుకు, పరిశుభ్రత, తాగునీరు, మాతా-శిశు ఆరోగ్యం, అంటువ్యాధుల నియంత్రణ, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు వంటి విభాగాల్లో సమన్వయంతో పని చేస్తున్నాము.

చెక్కులను పంపిణీ చేస్తున్న ఎంఎల్ఎ పంతం నానాజీ

సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి - కరప

సిఎం రిలీఫ్ ఫండ్ నుంచి లబ్దిదారులకు మంజూరైన చెక్కులను ఎంఎల్ఎ పంతం నానాజీ పంపిణీ చేశారు. ఆదివారం గొడారిగుంటలోని ఎంఎల్ఎ కార్యాలయంలో రూరల్ నియోజకవర్గానికి చెందిన పది మందికి కలిపి రూ.9,24,536 విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ పంతం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలనలో సంక్షేమ పథకాలకు పెద్దపీట వేస్తోస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి అండగా ప్రభుత్వం నిలుస్తుందన్నారు. ఇప్పటి వరకు రూరల్ నియోజకవర్గంలోని 117 మందికి కలిపి రూ.1,22,67,952 లబ్దిని చేకూర్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకుడు భోగిరెడ్డి కొండబాబు, మండల అధ్యక్షుడు బండారు మురళి, గొడ్డటిపాలెం సర్పంచ్ గోన అనూష, నాయకులు ఆంజనేయులు, భోగిరెడ్డి గంగాధర్, యాళ్ల వీర వెంకట సత్యనారాయణ, నక్క బ్రహ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

జ్యోతుల నాగేశ్వరరావును సత్కరిస్తున్న మహిళలు

యోగా రత్న అవార్డు గ్రహీతకు సత్కారం

ప్రజాశక్తి - కాకినాడ

యోగ రత్న అవార్డు గ్రహీత డాక్టర్ జ్యోతుల నాగేశ్వరరావును ఘనంగా సత్కరించారు. ఆదివారం స్థానిక సత్కళావాహినిలో 'ఆరోగ్య ప్రదాతతో ఆత్మీయ సమ్మేళనం' కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆధునిక యుగంలో రోగాలు బారిన అధిక శాతం ప్రజలు పడుతున్నారని అన్నారు. అటువంటి వారికి యోగా ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కాకినాడకు సమీపంలో ప్రకృతి ఆశ్రమాన్ని అందుబాటులోకి తేవాలన్నది యోగ భారత్ ఫౌండేషన్ లక్ష్యమని ఇందుకు ఆరోగ్యాభిలాషులందరూ సహకరించాలని ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ శ్రీహరి కోరారు. అనంతరం జ్యోతుల నాగేశ్వరరావును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో యోగ సాధకులు, ఆరోగ్యాభిలాషులు పాల్గొన్నారు.

ఎస్‌పి రాహుల్‌మీనాకు స్వామివారి చిత్రపటం అందజేస్తున్న అర్చకులు

అయినవిల్లి విఘ్నేశ్వరుని దర్శించుకున్న ఎస్‌పి

ప్రజాశక్తి - అయినవిల్లి

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అయినవిల్లి విఘ్నేశ్వర స్వామిని ఆదివారం డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా నూతన ఎస్‌పి రాహుల్ మీనా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత ఆయనకు ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయనకు ఆలయ ప్రధాన అర్చకులు వేద ఆశీర్వాచనం అందజేసి శేష వస్త్రాలతో సత్కరించి స్వామివారి చిత్రపటం బహూకరించారు. అయన వెంట అడిషనల్ ఎస్‌పి ప్రసాద్, కొత్తపేట డిఎస్‌పి మురళీకృష్ణ, సిఐ భీమరాజు, ఎస్ఐ హరికోటి శాస్త్రి ఉన్నారు.

జన జాగృతి ద్వారా అవగాహన కల్పిస్తున్న పోలీసులు

చట్టాలు, సైబర్ నేరాలపై అవగాహన

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

చట్టాలు, సైబర్ నేరాలు తదితర 18 అంశాలపై పోలీసులు జన జాగృతి చైతన్య రథం ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఆదివారం రాత్రి తీర గ్రామమైన ఎన్.కొత్తపల్లి, గొల్లవిల్లి సెంటర్ లలో జన జాగృతి చైతన్య రథానికి ఉన్న పవర్ ప్రెజెంటేషన్ ద్వారా వివరిస్తూ ప్రజలను చైతన్యపరిచారు. మాదకద్రవ్యాలు వినియోగంతో అనేక అనర్థాలు చోటు చేసుకుంటున్నాయని, డ్రగ్స్ మత్తులో పడి యువత జీవితాలను నాశనం చేసుకోవద్దని, గంజాయి నిర్మూలనకు ప్రజలు సహకరించాలని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్ఐ శ్రీనుబాబు, పోలీసు సిబ్బంది ఉన్నారు.

నూకాంబిక ఆలయాభివృద్ధికి రూ.1.10 లక్షల విరాళం

ప్రజాశక్తి - ఆలమూరు

విరాళం అందజేస్తున్న దాతలు

మండలంలోని చింతలూరు నూకాంబిక అమ్మవారి ఆలయం అభివృద్ధికి దాత విరాళం అందజేశారు. ఆలయంలో జరుగుతున్న గాలి గోపురం నిర్మాణం నిమిత్తం గ్రామానికి చెందిన మాతంశెట్టి నాగేశ్వరరావు గుప్తా, పర్వత వర్ధనమ్మ దంపతులు, చిన్నారులు శ్రీహరిణి, శ్రీసాహితిలు కలసి రూ.1,10,116ల విరాళంగా అందజేశారు. ఆదివారం ఆలయంలో ఈ మొత్తాన్ని గ్రామ పెద్దలు గన్ని వెంకట్రావు, వైట్ల శేషుబాబు, బొబ్బా మురళీకృష్ణ, లేగా లక్ష్మణరావులకు అందజేశారు. దాతలను పలువురు అభినందించారు.

జిల్లా అప్పా ప్రధాన కార్యదర్శిగా సత్యనారాయణ

ప్రజాశక్తి - ముమ్మిడివరం

ఎపి స్టేట్ పేరెంట్స్ అసోసియేషన్ (అప్పా) జిల్లా ప్రధాన కార్యదర్శిగా వడ్డీ సత్యనారాయణ ఎన్నికైనట్లు రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పిల్ల చంద్రం, జిల్లా అధ్యక్షుడు రేవు సురేష్ బాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల జరిగిన అప్పా రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికైన ట్లు తెలిపారు. ఆయన ఎంపిక పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. సత్యనారాయణ ముమ్మిడివరం బాలికల గురుకుల పాఠశాల పేరెంట్స్ కమిటీ అధ్యక్షునిగాను కొనసాగుతున్నారు.

భీమేశ్వరాలయంలో శరన్నవరాత్రులకు రాట ముహూర్తం

ప్రజాశక్తి - రామచంద్రపురం

పాల్గొన్న ఇఒ అల్లు దుర్గ భవాని, వాసంశెట్టి సత్యం

పంచారామ క్షేత్రం ద్రాక్షారామం భీమేశ్వర స్వామి ఆలయంలో జరిగే దేవి శరన్నవరాత్రి ఉత్సవాల ఆదివారం రాట ముహూర్తం చేశారు. దేవస్థానం వేద పండితులు ఆలయ ఇఒ అల్లు వెంకట దుర్గ భవాని ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం పాల్గొన్నారు. తొమ్మిది రోజులు కూడా జరిగే ఉత్సవాలను యాత్రికులు పాల్గొనాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు.

నేడు యథావిధిగా పిజిఆర్ఎస్

ప్రజాశక్తి - కాకినాడ

ప్రజా సమస్యల పరిష్కారం నిమిత్తం నిర్వహిస్తున్న పిజిఆర్ఎస్ కార్యాక్రమం సోమవారం యథావిధిగా జరుగుతుందని కలెక్టర్ షాన్‌మోహన్ సగిలి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్ గ్రీవెన్స్ హాలులో ఉదయం 10 గంటల నుంచి 1 గంట వరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు అందరూ విధిగా హాజరు కావాలని ఆయన ఆదేశించారు. పిజిఆర్ఎస్‌కు రాలేని అర్జిదారులు వారి యొక్క అర్జీలను Meekosam.ap.gov.in వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవచ్చునని తెలిపారు.

అగ్ని అస్త్రంతో చీడపీడల నిర్మూలన

ప్రజాశక్తి - మామిడికుదురు

ఈదరాడలో వరిపొలాల్లో డ్రోన్‌తో పిచికారీ

సహజ సిద్ధంగా తయారుచేసిన అగ్ని అస్త్రంతో చీడ పీడలను సమర్థవంతంగా నిర్మూలించ వచ్చునని డిపిఎం శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం ఈదరాడ ప్రకృతి వ్యవసాయ క్షేత్రంలో డ్రోన్ ద్వారా అగ్ని అస్త్రం ద్రావ ణాన్ని ఆదివారం పిచికారీ చేయించారు. చిరు పొట్ట దశలో ఉన్న పంటలో కాండము తొలుచు పురుగు, ఆకుముడత తెగులును అగ్ని అస్త్రం నివా రిస్తుందన్నారు. ఎకరానికి మూడు లీటర్ల అగ్ని అస్త్రం ద్రావణాన్ని 10 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలన్నారు. రైతులు తమ ఆరోగ్యంతో పాటు ఆర్థిక స్థితి గతులను దృష్టిలో ఉంచుకొని ప్రతి రైతు ఈ విధానాన్ని పాటించాలన్నారు ఈ కార్యక్రమంలో కుడి పూడి జానకి, చెల్లుబోయిన రాధ, గోగి లెనిన్, కుసుమ పద్మ, కుడుపూడి స్వాతినాగదుర్గ, ఎఇఒ శివరామకృష్ణ, రైతులు ఎరుబండి లక్ష్మయ్య, కుసుమ శ్రీధర్, తోట బాబ్జి, నైనాల శ్రీరంగనాథం, కోలా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

ఐక్య పోరాటాలకు సిద్ధం అవ్వాలి

ప్రజాశక్తి - సామర్లకోట

కార్మిక చట్టాల అమలు, పని గంటల విధానం, పిఎఫ్ ఇఎస్ఐ అమలు, సంక్షేమ బోర్డు ఏర్పాటు తదితర డిమాండ్ల సాధనకు హమాలీ కార్మికులు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక భీమేశ్వర లైన్స్ క్లబ్ భవనంలో బేవరేజెస్ హమాలీ వర్కర్స్ యూనియన్ ఐదవ రాష్ట్ర మహాసభ జరిగింది. తొలుత సిఐటియు పతాకాన్ని బేవరేజ్ హమాలి వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సుబ్బారెడ్డి ఆవిష్కరించారు. ఇటీవల మృతి చెందిన కడప జిల్లాకు చెందిన కార్మిక నాయకుడు పాగాల ప్రసాద్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సభలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.మదనమోహన్, రాష్ట్ర కార్యదర్శి విప్పర్తి కొండలరావు, ఉపాధ్యక్షులు ఎన్.ప్రసాదరావు, సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వా శేషబాబ్జి మాట్లాడారు. హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటుకు కృషి చేయాలన్నారు.

రాట ముహూర్తం చేస్తున్న ఆటో యూనియన్ నాయకులు

ఘనంగా పందిరిరాట ముహూర్తం

ప్రజాశక్తి - యానాం

స్థానిక న్యూ బస్టాండ్ వెంకటేశ్వర ఆటో యూనియన్ ఆధ్వర్యంలో విజయదశమి మహోత్సవాన్ని పురష్కరించుకుని పందిరి రాట ముహూర్తంను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆటో యూనియన్ సభ్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించి పందిరిరాట వేశారు. ఈ నెల 22 నుంచి 17వ దేవి నవరాత్రి మహోత్సవాలను నిర్వహించనున్నారు. ఉత్సవాలలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని యూనియన్ ప్రతినిధులు కోరారు.

ముగిసిన రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు

క్రీడా పోటీల్లో ఎంపికైన విజేతలకు బహుమతులు అందజేత

ప్రజాశక్తి - మండపేట

మండపేట డిగ్రీ కళాశాల వద్ద రెండు రోజులుగా జరుగుతున్న 49వ రాష్ట్ర స్థాయి టెన్నికాయిట్ పోటీలు ఆదివారంతో ముగిశాయి. 17 జిల్లాల నుంచి 136 మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. పురుషుల విభాగంలో ఆరుగురు, మహిళల విభాగంలో ఆరుగురు, విజేతలుగా నిలిచారు. వీరు త్వరలో ఉత్తర ప్రదేశ్ లో జరగనున్న జాతీయ స్థాయి టెన్నికాయిట్ పోటీల్లో ఎపి తరపున ఆడనున్నారు. విజేతలకు రెడ్ క్రాస్ సంస్థ రాష్ట్ర ఛైర్మన్ రామారావు దంపతులు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా క్రీడా పోటీల నిర్వాహకుడు, ఇండియన్ రిఫరీ కుంచె రమేష్ ను రాష్ట్ర అసోసియేషన్ నాయకులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర నాయకులు, స్థానిక నేతలు, పీడీలు, ఉపాధ్యాయులు, దాతలు తదితరులు పాల్గొన్నారు.

బకాయిల కోసం 104 ఉద్యోగుల వినతి

ప్రజాశక్తి - కాకినాడ, కరప

అరబిందో కంపెనీ నుంచి రావలసిన బకాయిలను, చట్టపరమైన చెల్లింపులను చెల్లించాలని 104 ఉద్యోగుల జిల్లా యూనియన్ నాయకులు కాకినాడ సిటీ ఎంఎల్ఎ వనమాడి వెంకటేశ్వరరావుని కలిసి విజ్ఞప్తి చేశారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు మాట్లాడుతూ ప్రస్తుత యాజమాన్యం భవ్య సర్వీసెస్ ప్రయివేట్ లిమిటెడ్ బఫర్ ఉద్యోగులను తీసుకోవాలన్నారు. నెలకు క్యాజువల్ లీవ్ ఇచ్చే విధానం కొనసాగించాలన్నారు. పెరిగిన నిత్యవసర ధరలకు అనుగుణంగా ప్రభుత్వ ఔట్ సోర్సింగ్ జిఒ ప్రకారం డిఇఒలకు రూ.18,500 జీతం, అలాగే డ్రైవర్లకు స్లాబ్ విధానం అమలు చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో సేవలందిస్తున్న 104 వాహనాలలో మందులు కొరతలు లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఇఎస్ఐ, పిఎఫ్ సక్రమంగా అమలు చేయాలని, ఇఎస్ఐ అమలు కాని ఉద్యోగులందరికీ హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి త్రిమూర్తులు, డివిజన్ నాయకులు హరిప్రసాద్, షేక్ ఖలీషా, శ్రీను, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

నేడు విద్యారంగ సమస్యలపై బైక్ ర్యాలీ

ప్రజాశక్తి - గొల్లప్రోలు

ఉపాధ్యాయుల విద్యారంగ సమస్యలపై యుటిఎఫ్ ఆధ్వర్యంలో మండలంలోని చేబ్రోలు, గొల్లప్రోలు ప్రాంతాల్లో బైక్ ర్యాలీ సాగుతుందని మండల యుటిఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు జి. ఈశ్వరరావు, ఎంవి.సత్యనారాయణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ర్యాలీలో పెద్దఎత్తున ఉపాధ్యాయులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి - కాజులూరు

సోమవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ జె.రాంబాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపిపి అధ్యక్షతన సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు సర్వసభ్య సమావేశం ప్రారంభం అవుతుందన్నారు. మండలంలోని అన్ని శాఖల అధికారులు తమ శాఖపరమైన నివేదికలను తీసుకు రావాలన్నారు. ఈ కార్యక్రమానికి ఎంపిటిసి సభ్యులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

ఆక్వాకల్చర్ స్టీవార్డ్‌షిప్ కౌన్సిల్ ష్రింప్ ప్రమాణాల ప్రకారం జీవవైవిధ్యం-పర్యావరణ మరియు భాగస్వామ్య-సామాజిక ప్రభావ అంచనాల కోసం ప్రజా సంప్రదింపుల సమావేశం

ఆక్వాఫార్మ్ పేరు: KVVSN INFRA PVT LTD - AQUA FARM,
చిరునామా: Korupalli, Pendayala, Nidadavolu (M), E.G Dt, AP.
GPS: 16.864840, 81.734373
సంప్రదింపు తేదీ మరియు సమయం: 25/09/2025 ఉ.10.30 hrs
స్పాన్సర్: AVANTI FROZEN FOODS PRIVATE LIMITED
మీ సూచనలు మరియు అభిప్రాయాలను:
assessments@greenranks.com ఇమెయిల్ ద్వారా తెలుపవచ్చు
గ్రీన్ రన్క్స్ గ్లోబల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్
www.greenranks.com

ఆక్వాకల్చర్ స్టీవార్డ్‌షిప్ కౌన్సిల్ ష్రింప్ ప్రమాణాల ప్రకారం జీవవైవిధ్యం-పర్యావరణ మరియు భాగస్వామ్య-సామాజిక ప్రభావ అంచనాల కోసం ప్రజా సంప్రదింపుల సమావేశం

ఆక్వాఫార్మ్ పేరు: SRI G PANDU RANGA RAJU & OTHESRS AQUA FARM
చిరునామా: Krishnapuram (V), Thondangi (M), Kakinada Dt, AP.
GPS: 17.260610, 82.484922
సంప్రదింపు తేదీ మరియు సమయం: 24/09/2025 ఉ.10.30 hrs
స్పాన్సర్: AVANTI FROZEN FOODS PRIVATE LIMITED
మీ సూచనలు మరియు అభిప్రాయాలను:
assessments@greenranks.com ఇమెయిల్ ద్వారా తెలుపవచ్చు
గ్రీన్ రన్క్స్ గ్లోబల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్
www.greenranks.com

ఆక్వాకల్చర్ స్టీవార్డ్‌షిప్ కౌన్సిల్ ష్రింప్ ప్రమాణాల ప్రకారం జీవవైవిధ్యం-పర్యావరణ మరియు భాగస్వామ్య-సామాజిక ప్రభావ అంచనాల కోసం ప్రజా సంప్రదింపుల సమావేశం

ఆక్వాఫార్మ్ పేరు: S.S AQUA FARM,
చిరునామా: Pulagurtha (V), Anaparthi (M), DR BRA Konaseema Dt, AP
GPS: 16.836973, 81.959784
సంప్రదింపు తేదీ మరియు సమయం: 22/09/2025 ఉ. 10.30 hrs
ఆక్వాఫార్మ్ పేరు: VVR AQUA FARM,
చిరునామా: Valuru (V), Kapileswaram (M), DR BRA Konaseema Dt, AP
GPS: 16.831439, 81.935969
సంప్రదింపు తేదీ మరియు సమయం: 23/09/2025 ఉ.10.30 hrs
స్పాన్సర్: AVANTI FROZEN FOODS PRIVATE LIMITED
మీ సూచనలు మరియు అభిప్రాయాలను:
assessments@greenranks.com ఇమెయిల్ ద్వారా తెలుపవచ్చు
గ్రీన్ రన్క్స్ గ్లోబల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్
www.greenranks.com

ఒరిజినల్ మార్కుల మెమోలు పోయినవి

మాకా మణిదీప్ సాయి, S/o వీర వెంకట జగన్ మోహన్, ఇం.నెం. 3-143, పాలంగి, ఉండ్రాజవరం (మం), తూర్పు గోదావరి జిల్లా. ఈ చిరునామా లోని నాకు చెందిన ఒరిజినల్ ఎస్ ఎస్‌సి సర్టిఫికెట్, **1104218226**నెంబర్ తో ఇంటర్మీడియట్ ఒరిజినల్ మార్కుల మెమో లు జిరాక్స్ నిమిత్తం పాలంగి నుండి ఉండ్రాజవరం వెళుతుండగా మార్గమధ్యంలో పోయినవి. దొరికిన వారు పై అడ్రస్ లోని సెల్ నెంబర్ **9866159771**కు తెలియజేయ గలరు.

మాకా మణిదీప్ సాయి
S/o వీర వెంకట జగన్ మోహన్,
ఇం.నం.3-143, పాలంగి, ఉండ్రాజవరం(మం),
తూర్పు గోదావరి జిల్లా.

ప్రకటన

మా క్లయింటు కాకినాడ జిల్లా, తొండంగి మండలం, కొత్తపెరుమాళ్ళపురం గ్రామ పంచాయితీ, ఆవుల మంద గ్రామం, డో.నెం. 1-1 రు కాపురస్తులు అంబుజాలపు శ్రీను గారి భార్య అంబుజాలపు భవాని యిచ్చిన సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా,
మా క్లయింట్ అంబుజాలపు భవాని గారికి కాకినాడ జిల్లా, తొండంగి మండలం, కొత్తపెరుమాళ్ళపురం గ్రామ పంచాయితీ, కోన ఫారెస్టు గ్రామ రెవెన్యూలో చేరిన ఆవుల మంద గ్రామం తాలూకు సర్వే నెం. 2-4 రు, డోరు నెం.4-82 రు లో చ.గ.145.2 లేక చ.మీ.121.48 లు గల ఖాళీ నివేశన స్థలములో మా క్లయింటుకు గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్లు గల ఆర్.సి.సి. డాబా యిల్లు కలదు. సదరు ఇల్లు తాలూకు ఖాళీ స్థలము మా క్లయింటుకు **ది.25-04-2023వ** తేదీన శ్రీ తుని సబ్ రిజిష్టరు వారి కార్యాలయంలో రిజిష్టరు కాబడిన **4831/2023రు** గా క్రయదస్తావేజు రీత్యా దఖలుపడినది. సదరు 4831/2023 క్రయదస్తా వేజు లింకు డాక్యుమెంట్ అయిన **ది.23-06-2020** తేదీన శ్రీ తుని స.రి. వారి కార్యాలయములో దస్తావేజు **నెం.3257/2020** రుగా రిజిష్టర్ కాబడిన క్రయదస్తావేజును మా క్లయింటు **ది.10-08-2025** వ తేదీన పెరుమాళ్ళపురం నుండి తుని వెళ్ళుచున్న సమయంలో మార్గం మధ్యలో ఎక్కడో పడిపోయింది. కావున సదరు డాక్యుమెంట్ ఎవరికైనా దొరికిన యడల నాకు గాని మా క్లయింటు అంబుజాలపు భవాని భర్త. అంబుజాలపు శ్రీను గారికి గాని అందజేయవలసినదిగా కోరుచున్నారు. సదరు దస్తావేజును పురస్కరించుకుని ఎలాంటి లావాదేవీలు జరిపిన యెడల మా క్లయింట్ను బైండ్ చేయవని అట్లు చేసిన యడల మా క్లయింట్ తీసుకొనే సివిల్ క్రిమినల్ చర్యలకు బాధ్యులు కాగలరని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

కె.కె.ఎస్.సూర్యనారాయణ
అడ్వకేట్, పిఠాపురం,
సెల్. 7013500599

ప్రకటన

గాదె నాగ వెంకట బ్రహ్మ సతీష్ తండ్రి సత్యనారాయణ మూర్తి, డోర్.నెం.10/3 మాచవరం గ్రామం అంబాజీపేట మండల కాపురస్తులు యావన్మంది ప్రజానికానికి తెలియజేయునది ఏమనగా నాదగ్గర మాచవరం గ్రామ కాపురస్తులు నందెపు సత్యనారాయణ గారి కుమారుడు సూర్యనారాయణ అతని కుటుంబ అవసరాలు నిమిత్తం **ది.16-03-2023న 5,00,000/- (అక్షరాలా ఐదులక్షలరూపాయిలు)** తిరిగి చెల్లించే నిమిత్తం తీసుకుని నాపేరున **ది.16-03-2023న తన స్వదస్తూరితో ప్రామిసరీ నోటును వ్రాసి ఇచ్చినారు.** సదరు బాకీని తిరిగి చెల్లించుటకు అతని పేరున మాచవరం గ్రామంలో ఉన్న స్థిర ఆస్తి సర్వేనెం.419-4బి విస్తీర్ణం 0.55సెంట్లు ఆస్తి యొక్క ఒరిజినల్ రిజిస్ట్రార్ దస్తావేజు **ది.19-02-2015ను(డాక్యుమెంట్‌నెం 410/2015 యస్.ఆర్.ఒ. అంబాజీపేట)** నాకు ఇచ్చి నా బాకీ తిరిగి చెల్లించిన తరువాత తిరిగి పట్టికెళతానని ఇచ్చినారు. **నాకు ది.11-11-2024న 10,000/- (అక్షరాలా పదివేలు రూపాయిలు) జమ చేసినారు.** అప్పటినుండి నా బాకీ అడుగుతున్నా తిరిగి చెల్లించుటలేదు. అంతేకాకుండా పై తెలిపిన ఆస్తిని అతని కూతురు పేరున గాని మరియు అతని బంధువర్గం పేరున గాని సీక్రేట్‌గా బదిలి చేయుటకు ప్రయత్నం చేయుచున్నారని రుఢీగా తెలియవచ్చినది. కావున ఏవన్మంది ప్రజానికానికి తెలియజేయునది ఏమనగా నందెపు సత్యనారాయణ గారి కుమారుడు సూర్యనారాయణతో పై స్థిర ఆస్తి విషయంలో ఎటువంటి లావాదేవిలు జరపవద్దని ఒకవేళ జరిపిన సదరు లావాదేవిలు నాకుబైండ్ చేయవని తెలియజేస్తున్నాను.

గాదె నాగవెంకట బ్రహ్మ సతీష్
మాచవరం గ్రామం, అంబాజిపేట మండలం
సెల్.9440504507